# ఔట్వేర్ నౌరసమ్

-జె.మాలతి

"అమ్మా! నేను నీతో కాకపోతే ఎవరితో చెప్పకుంటానే?" అమ్మ కొంగు పట్టుకుని గారాలు పోయాడు నీలేష్.

"ఏమంటాడో అడిగి తెలుసుకో. నీ సుపుత్రుడు నీ బ్రాండేనాయె. ాతో చెప్పడు" పేపర్ టపటపలాడిస్తూ పక్కనుంచి వంకరగా ిలేష్‌వైపు నిరసనగా చూసి పార్వతమ్మను ఉద్దేశించి అన్నాడు ఁగన్నాధం.

"ఏదో చెప్పరా. రెండుపక్కలా నా ప్రాణాలు తోడేస్తున్నారు. ిమిట్రా నీ నస" కొంగు నీలేష్ చేతిలోంచి విడిపించుకుని గట్టిగా ిసురుకుంది పార్వతమ్మ.

"అమ్మా! మరి... నేను గంగాళంతో పడలేనే"

"గంగాళాలూ, బిందెలేమిట్రా? సరిగ్గా చెప్పి చావు"

"అదేనమ్మా...కావ్యని కోడలిగా చేసుకుంటానన్నావుకదా. కావ్య చూస్తే ొద్ద గంగాళంగా...నాకీ పెళ్లి వద్దు."

"అలా గడ్డిపెట్టు మీ అమ్మకి. ఎంచి ఎంచి ియిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌ని నీ మెడకి కడదామ ంకుంటోంది'' పేపర్ నుంచి దృష్టి కదల్చకుం ానే చెణుకు విసిరాడు జగన్నాధం.

"ఔన్లే...అమ్మాయి వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపి యన్ అయితే మరి మీరేంటో? ప్రమథ గణానికి క్కువా నంది వాహనానికి తక్కువా''

"హూ... నన్ను సాధిద్దామనేగానీ ఒక్కగా ొక్క కొడుక్కి సన్నజాజి పువ్వులాంటి చక్కని ిల్లని చూడక తగుదునమ్మా అని పోతులాంటి ిల్లని సెలెక్ట్ చేసావు చూసుకుని'' చివరి ాటలు గొణిగాడు భార్యకు భయపడి.

"అనందనండి.. కట్నం ఎక్కువిస్తానంటే చేదే ిటి? ఇవాళా రేపు ఆడపిల్లలు పీపాల్లా ఉండ ానికి ఇష్టపడడమేలేదు. చిన్నతనం, వాళ్లింట్లో ిద్దువల్ల అలాగయింది. రేపు మనింటికి వచ్చాక అన్నీ తనే నేర్చుకుంటుంది. జిమ్‌కి, యోగాకి, బ్యూటీపార్లర్‌కి వెళ్తుంటే నెల్లాళ్లల్లో నాలా బంగారు తీగలా అయిపోదూ'' మెళ్లో నగలు, భుజమ్మీద కొంగూ సవరించుకుంటూ నిలువుటద్దంలో కళ్లు తిప్పుకుంటూ మురిసిపో యింది పార్వతమ్మ.

"విన్నావురా...నీలూ... నేకాదు చెప్పింది స్వయానా మీ ముద్దుల మమ్మీయే డిక్లేర్ చేసింది. అంతా డిసైడైపోయింది. నువ్వు కాదన్నా మరి ఆవిడ మాట తప్పిపోదు. నీకు గంగాళమే ప్రాప్తం''

"చెప్పడం సంబడం మాబానే వుందిగానీ మీరోసారి నుంచోండి. అద్దం ముందుకు వచ్చి చూసుకోండి. ఎట్టా ఆ బొజ్జ వేళాడుతోందో? బొజ్జ గణపయ్యగారూ కుర్రాడికి నచ్చచెప్పడం పోయి వాడికా పిల్లమీద రోత పుట్టించేలా మాట లంటారా? మీరిద్దరేమన్నా ఈ సంబంధం నాకిష్టం. నా కోడలు లక్ష్మీదేవిలా ఘల్లుఘల్లు మంటూ కాపురానికి వస్తుంది. రాకతప్పదు. అదిగో బల్లి అరిచింది శుభం.''

"లోపలకు రావచ్చునా... వేళగానీ వేళ వచ్చానా?'' అంటూ దుర్గారావు ప్రవేశించాడు.

తన మాటలన్నీ విన్నాడేమోనని గతుక్కు మంటూనే "అయ్యో మంచిమాటే. రండి అన్న య్యగారూ...కూర్చోండి కాఫీ తెస్తాను'' అంటూ వియ్యంకుడికి మర్యాదచేసి సరిగ్గా మాట్లాడ మని మొగుడికి సైగ చేసి లోపలకు నడిచింది పార్వతమ్మ.

"ఏం బావగారూ! కులాసానా? శుభలేఖల ప్రింటింగ్ గురించి మాట్లాడదామని వచ్చాను. మరి మీరు...మా అమ్మాయి కావ్య గురించి...''

"విన్నారేమిటి మా మాటలు. చిన్నతనంకొద్దీ మావాడు ఏదో అంటున్నాడు. అదేం మనసులో పెట్టుకోకండి. నేను చెబుతున్నానుగా. పిల్ల అపర లక్ష్మీదేవి. శుభలేఖలవీ మీ బావగారితో మాట్లా డండి. ముందీ కాఫీ పుచ్చుకోండి'' అని కాఫీ కప్పు చేతికిచ్చింది పార్వతమ్మ.


"అది నిజమే బావగారూ... ఏదో ఎప్పుడన్నా కొంచెం అన్నా మావాడు మా మాట జవదా టడు. మీరేం టెన్షన్లు పెట్టుకోవద్దు. అయితే పెళ్ల య్యేలోపు అమ్మాయిని ఓ పిసరు స్లిమ్‌గా'' నసి గాడు జగన్నాధం.

"తండ్రిని నేను అనకూడదుగానీ మా అమ్మాయి గున్నఏనుగులానే వుంటుంది. వాళ్ల అమ్మ పోలిక. కానీ పెళ్లి జరగడానికి ఇంకా నల భైరోజులుంది. ఈలోపల అది నాజూగ్గా తయా రుకావడానికి...చెల్లెమ్మ అన్నట్లుగా జిమ్‌కీ, బ్యూటీపార్లర్‌కి పంపే పూచీ నాదీ'' అన్నాడు దుర్గారావు.

ఇంటికొచ్చి కావ్యతో ఆ సంగతే చెప్పాడు. పెళ్లాం సుభద్రతో కూతురికి పదార్థాలన్నీ ఒకో చిన్న స్పూను ఒడ్డించమని, అన్నం అసలు పెట్ట వద్దని చెప్పాడు.

"ఇదెక్కడి చోద్యమండీ... పిల్లని అన్నం పెట్టక చంపుతారా ఏమిటి? వీళ్లు కాకపోతే మరో సంబంధం చూడండి'' అని కళ్లనీళ్లు పెట్టుకుంది సుభద్ర.

"ఈ సంబంధం మాత్రం మార్చేదిలేదు. రెండుపక్కల నుంచీ ఆస్తులు కలిసి పిల్లలు సుఖ పడతారు. మనకీ ఒక్క కూతురే. వాళ్లకీ ఒక్క కొడుకే. అపాటి పిల్లను నాజూగ్గా తయారు చేయలేని నువ్వేం తల్లివి?'' ఉరిమాడు దుర్గా రావు.



కూతురి పెద్ద వెండికంచంలో స్పూను ప్రకారం అన్నం లేకుండా వడ్డన చేసేసరికి కంచం రాకాసినా ఆవురావురుమంటూ అప్పళించుకు చూస్తున్నట్లు అనిపిస్తోంది ఆవిడకు.

డైనింగ్ టేబుల్ దగ్గర కావ్య చేతులు కట్టుకుని కూర్చుంది.

అన్నం లేకుండా స్పూను పప్పు, స్పూను కూరా, స్పూను పులుసు... ఇట్లా వేళ్లు చీక్కోవాలా? కూతురుతోపాటు తల్లీ విచారపడి దుర్గారావు అటు వెళ్లగానే కంచం నిండా తల్లి వడించగా కావ్య యధాలాపంగా ఆరగించేసింది.

***

నాలుగురోజులు పనుల బిజీలో దుర్గారావు ఈ సంగతి మరచిపోయాడు. ఐదోరోజు అమ్మాయిని చూస్తే ఇంకొంచెం లావెక్కినట్లు అనిపించింది.

"ఏమే... అమ్మాయికి డైటింగ్ చేయిస్తున్నావా? ఏదో జ్యూస్‌లవీ ఇచ్చి అన్నం మానిపించు" అంటూ హుంకరించాడు.

ఆరోజు అద్దంలో చూసుకున్న కావ్యకు తనంటే తనకే సిగ్గేసింది. పొట్టా, ఛాతీ కలసిపోయాయి. వారంరోజుల కిందటి నైటీ ఇప్పుడు పట్టడంలేదు. పంజాబీ డ్రెస్సులు ఎక్కడికక్కడ పిట్లిపోతున్నాయి.

కాబోయే హబ్బీ నీలేష్‌ను గుర్తుకు తెచ్చుకుంది. ఎంత సన్నం.. తను ఇట్లా రండోల్‌గా!

ఆ రోజు అమ్మ అన్నం పెడితే కన్నీళ్లతో కంచానికి బై చెప్పేసింది. తన గదిలో బోల్టు బిగించి కళ్లల్లోంచి జలపాతాలు కురిపిస్తూ తలగడలు తడిపేసింది.

టీపాయ్ మీద పేపర్లు తీసి జిమ్‌లు, యోగా సెంటర్ల యాడ్స్ చూస్తోంది మర్నాటి నుంచి చేద్దామని.

అప్పుడు చూసింది డాక్టర్ నౌరసమ్, బ్యూటీ స్పెషలిస్టు కమ్ న్యూట్రిషన్ ఎక్స్‌పర్ట్. కింద డాక్టర్ క్లినిక్ వివరాలు, ఫోన్ నెంబర్లు వగైరా... దిగ్గున లేచి సెల్‌లో కాంటాక్టు చేసింది.

"హలో డాక్టర్ నౌరసమ్ స్పీకింగ్... మీరెవరు?"

"హలో డాక్టర్... మీ క్లినిక్‌కి రావాలనుకుంటున్నాను. నేను చాలా ఓవర్‌వెయిట్. అది నెల్లాళ్లల్లో తగ్గేలా చేయగలరా?"

"ఓ...డాక్టర్ నౌరసమంటే నౌరసమే. నెల్లాళ్లు కూడా ఎందుకు? పదిహేనురోజుల్లో నూట యాభై కిలోల బరువు తగ్గించగలను. అయితే ఫీజెక్కువ తీసుకుంటాను. తొందరగా అంటే...ఫీజు డబుల్ లేదా ట్రిబుల్ అవుతుంది. కేస్‌ని బట్టి."

"ఫీజ్ ఎంతైనా ఇవ్వగలను. నాక్కావాల్సింది రిజల్ట్ గ్యారంటీయేనా?"

"రిజల్టు గ్యారంటీయే. ఫీజు విషయం నసిగితే మాత్రం రెండురెళ్లు ఆరులో డాక్టర్ చేసినట్లు కేస్ రివర్సు అవుతుందని ముందే వార్నింగ్ ఇస్తున్నాను."

"ఫీజు ఎగ్గొట్టే రకం కాదు నేను. మీరు ఫీజ్ తీసుకుని ట్రీట్‌మెంట్ ఎగ్గొట్టే రకమేమో చూసుకోండి డాక్టర్ నౌరసమ్‌గారూ."

"..."

"హలో...డాక్టర్ నౌరసమ్. మీరన్నట్లే నేనూ నవ్వుతాలకన్నాను. రేపు ఎన్నిగంటలకు రమ్మంటారు?"

"నౌరసమ్ సరిగ్గా నైనోక్లాక్కి శుభారంభం చేస్తాడమ్మా... సరిగ్గా నైన్‌కి రండి"

★★★


మర్నాడు తొమ్మిదిగంటలకు డాక్టర్ నౌరసాన్ని దర్శించింది కావ్య.



## ఇంటిపై కూలిన హెలికాప్టరు

అమెరికాలోని విస్కాన్సిన్‌లో మంచుపొగలతో ఇరుక్కున హెలికాప్టరు తిన్నగా ఒక ఇంటిమీద కూలితే పెట్రోలు భగ్గుమని అగ్నిప్రమాదం జరిగి దాన్లోని ప్రయాణీకులిద్దరూ చనిపోయారు. కాని ఆ యింటి బెడ్రూముని చీల్చుకుంటూ ఆ హెలీకాప్టరు మండిపోయినా అక్కడ నిద్రపోతున్న ముగ్గురికి ఎటువంటి గాయాలూ కాలేదు.

-విమలారామం




అమ్మాయిల్ని స్లిమ్‌గా చేసే డాక్టర్ ఇంత హిప్పోపొటామస్‌లాగా ఉంటాడను కోలేదు కావ్య.

డాక్టర్‌గారు వేరే ఉన్నారని వెతుకుతుంటే "హలో...హలో.. నేనే డాక్టర్‌ని. మీరు?"

"నేను కావ్య. నిన్న మీకు ఫోన్ చేసి అపాయింట్‌మెంట్ తీసుకున్నానుగా. నా పెళ్లికి ఇంక థర్టీఫైవ్ డేస్ టైముంది. థర్టీడేస్‌లోగా నేను స్లిమ్‌గా తయారుకావాలి."

"థర్టీడేస్ కూడా అక్కర్లేదు. నైన్‌డేస్. ఇంకా మాట్లాడితే వన్‌వీక్‌లో మీ ఆకారం మార్చి మిమ్మల్ని ఐశ్వర్యారాయ్, ఇలియానాలాగా మార్చగల కెపాసిటీ నాకుంది" గర్వంగా నవ్వుతూ బ్రహ్మానందంలాగా క్రాఫ్ స్టైలిష్‌గా ఎగదోసాడు డాక్టర్ నౌరసమ్. "అయితే ఫర్ డే నైన్ హండ్రెడ్ రుపీస్ ఛార్జ్ చేస్తాను."

"ఫర్ డే నైన్ హండ్రెడ్. అన్‌బిలీవబుల్. ఈ ఫీజ్ ఎక్కడా ఉన్నట్లులేదే."

"ఈ ఫీజ్ ఉన్నట్లులేదు. నువ్వూ వున్నట్లులేదు. ఫీజివ్వడం కష్టమనుకుంటే యూ కెన్ లీవ్ మై క్లినిక్."

"అసలు నేనుతప్ప ఎవ్వరూ కనబడరేం?"

"ఛార్జెస్ ఎక్కువ. అందుకని..." లేని గడ్డాన్ని తడుముకుంటూ ఫోజు కుమ్మరించాడు.

"సరే...నాకు ఎక్సర్‌సైజెస్ అవీ?"

"అవసరంలేదు."

"యోగా"

"అక్కర్లేదు."

"మరి వెయిట్ రిడక్షన్ ఎలా?"

"దటీజ్ బేస్‌డ్ ఆన్ డైట్"

"డిటెయిల్స్ చెప్పండి డాక్టర్"

"ఫస్ట్ పే ద బిల్. దెన్ సీ మై స్టైల్"

"మీ స్టైలేమిటి?" కావ్య మొహంలో ఆశ్చర్యం.

"నా వే ఆఫ్ ట్రీట్‌మెంట్."

"డాక్టర్...ఇదిగో ఫీజు"

"జ్ఞాపకముంచుకో. డైలీ రాగానే ఫస్ట్ ఫీజు. ట్రీట్‌మెంట్ నెక్స్ట్. నీ ట్రీట్‌మెంట్ డయటేతోకదా. నా పేరే నౌరసమ్. అంటే డెయిలీ సైన్‌టైప్స్ ఆఫ్ జ్యూసెస్ ప్రిస్క్రయిబ్ చేస్తాను. అవి మాత్రం చాలా స్ట్రిక్ట్‌గా ఫాలో అవ్వాలి."

"సరే చెప్పండి డాక్టర్."

"కాకరకాయ జ్యూస్ కొంచెం వుప్పుతో మాణింగ్ సిక్స్‌కి."

"అంత పొద్దునే చేదు కాకరకాయ తాగితే వాంతులవుతాయేమో డాక్టర్"

"అయితే అవనీ. అదేగా మనక్కావాల్సింది. ఆహారం ఇమడకపోతే ఆటోమేటిగ్గా సన్నబడిపోతావ్."

"సరే తరువాత"

'కమలాపండు తొక్కల జ్యూస్ కొంచెం మిరియాల పొడితో."

"తొక్కలతోనా డాక్టర్?"

"ఔను... పళ్లు ఒలిచి మీ మమ్మీకి డాడీకి ఇచ్చేయ్. తొక్కలతో నువ్వు జ్యూస్ చేసుకో"

"తాగగలనో లేదో డాక్టర్?"

'ఏమిటమ్మా... చెప్పుంటే మధ్యలో డిస్టర్బ్ చేస్తావు...

"రెండే అయ్యాయి డాక్టర్ తరువాత..."

"తరువాత పచ్చి బొప్పాయి తొక్కల జ్యూస్. తొక్కలు నీ జ్యూస్‌కి.

ాపల మేటర్ ఇంట్లో కూరకి. ఇక నెక్స్ట్ టొమాటా జ్యూస్.''

"ఇది కూడా తొక్కలేనా?''

"కాదు. పూర్తిగా టొమేటాలతోనే. రెండు టొమేటాలు, కొంచెం జీలకర్ర ప్పుతో.''

"తరువాత?''

"మధ్యాహ్నం మాత్రం గ్రేప్ జ్యూస్. షుగర్ లేకుండా మైండిట్. ధ్యాహ్నం నిద్రపోయి లేచాక నిమ్మతొక్కల జ్యూస్ చిటికెడు వుప్పుతో. ాయల్లో రసం ఊరగాయల్లో పోయమని మీ మమ్మీకి ఇచ్చేయ్. ఇవ న్యాక క్యారెట్ జ్యూస్.''

"క్యారెట్ జ్యూస్‌లో సాల్టో, షుగరో?''

"అబ్బా...మధ్యన డిస్టర్బ్ చేయకమ్మా. నైన్ అయ్యాయో లేదో నేలెక్క ాలికదా. షుగరన్న ప్రసక్తి పెట్టకు. దెన్...ఏం చెప్పాను. క్యారెట్‌కదా. ప్పుడు ముల్లంగి జ్యూస్ వాము, వుప్పువేసి. ఫైనల్‌గా రాత్రి పడుకోబోయే ుందు చక్కటి యాపిల్ జ్యూస్. సుఖమైన నిద్ర పట్టడానికి నువ్వు సన్న ండ్డా శవంలా అయిపోకుండా. ఇది వన్ వీక్ షెడ్యూల్. మాణింగ్ సిక్స్‌కి స్టార్ట్ చేసి టు అవర్స్ ఇంటర్వెల్‌లో తీసుకుంటూ ఉండాలి. జాగ్రత్తగా న్నావా? మళ్లీ మళ్లీ రిపీట్ అంటే నాకు సాధ్యంకాదు. ప్రతిరోజూ ఎట్లా ందో ఈవెనింగ్ వచ్చి నాకు చెప్పి ఏ రోజు ఫీజు ఆ రోజు ఐమీన్... నైన్ హండ్రెడ్ ఇచ్చి వెళ్లాలి. ఏదీ మర్చిపోవుకదా. ఆఫ్టర్ ఎ వీక్ మళ్లీ జ్యూసెస్ ూరుస్తాను. నీ ఇంప్రూవ్‌మెంట్ మీద డిపెండ్ అయి వుంటుంది. నువ్వు ంత కష్టపడితే అంత ఫలితం వుంటుందని మర్చిపోకు. సరేనా... ఆల్ ది రెస్ట్.''

"ఏదీ మర్చిపోను డాక్టర్. వస్తాను''

***

మర్నాడు పొద్దున లేస్తూనే కాకరజ్యూస్. కడుపులో వికారం, వాంతులు. కావ్య వాంతుల గడబిడకి నిద్రలో వున్న దుర్గారావు లేచి సినిమా గాబరా పడ్డాడు.

"ఒసే భద్రా! అమ్మాయి ఇంట్లోనే వుంటోందా? ఇటూ అటూ తిరుగు తోందా? కడుపో కాలో చూడవే''

"అబ్బ...ఏం లేదండీ... కాకరజ్యూస్ తాగిందంతే. కన్నకూతుర్నే నమ్మరు మీరు''

"అలా అయితే సరే. నా గాభరా నాది''

ఆ సాయంత్రం డాక్టర్ నౌరసమ్ దగ్గరకు వెళ్లింది కావ్య.

"కష్టంగా ఉంది డాక్టర్ ఈ జ్యూస్‌లు...''

"ఔనమ్మా...కష్టమే. అన్నీ కష్టమే మీకు. నేను జిమ్‌కి, యోగాకి వెళ్లే బాధ తగ్గించానా లేదా? నా రెప్యూటేషన్ చెడగొడతావా ఏం? చెప్పినట్లు చేస్తేనే వెయిట్ తగ్గేది. ఏదీ నీ ఫియాన్స్ నీరజ్.''

"నీరజ్ కాదు నీలేష్ డాక్టర్''

"నీలేష్‌కి తగ్గ జోడీవు అవుతావు. చేతకాదా? నౌరసమ్ దగ్గరికే రాకూ డదు నీలాంటివాళ్లు''

ఆ కసుర్లకి కన్నీళ్లు పెట్టుకుంటూనే ఫీజు చెల్లించి గబగబా ఇంటికొ చ్చింది కావ్య.

***

వారం పూర్తయ్యేసరికి కావ్య పది కేజీల బరువు తగ్గింది. కావ్యలో ఉత్సాహం ఉరకలేసింది.


"ఈ వన్‌వీక్‌లో ఇంత ఇంప్రూవ్‌మెంట్ వుంది కాబట్టి నీ షెడ్యూల్‌లో టూ ఛేంజెస్ తెస్తున్నానమ్మాయ్. ఒకటి ఆరంజ్ తొక్కలు వదిలేసి పళ్ల జ్యూస్ తీసుకో. రెండు బొప్పాయి తొక్కలు వదిలేసి దానికి ఆల్టర్నేటివ్‌గా బీట్‌రూట్ జ్యూస్ తీసుకో.''

సెకండ్ వీక్ ఎండ్‌కి వచ్చేసరికి కావ్య మరో పదికేజీల బరువు తగ్గింది. అంతేకాక రకరకాల జ్యూస్‌లు టైమ్ ప్రకారం సేవించడంవల్ల ముఖానికి, చర్మానికి గొప్ప నిగారింపు వచ్చింది.

అప్పటి ప్రోగ్రెస్‌తో కావ్యతోపాటు నౌరసమ్ కూడా ఖుషీ అయిపో యాడు.

"వెరీగుడ్... పేషెంట్ అంటే ఇలా ఉండాలి. ఎంచక్కా నాకు మంచి పేరు తెస్తున్నావు. ఇక నీ ఎగ్జాంపుల్, ఫోటోలు చూసి నాకు పేషెంట్స్ క్యూ కడ తారు'' అన్నాడు డాక్టర్ నౌరసమ్.

ఎంత దాచుకుందామన్నా దాగని ఆనందం అతని ముఖమంతా వ్యాపిం



## రీమేక్‌లో వెంకటేష్?

'స్లమ్‌డాగ్ మిలియనీర్' సినిమాని తెలుగులో రీమేక్ చేసే అవకాశాలు న్నాయనే మాట వినిపిస్తోంది. ఇందులో అనిల్‌కపూర్ పాత్రని వెంకటేష్ పోషించవచ్చని, దీన్ని 'దిల్ రాజు' నిర్మించవచ్చనీ కూడా ఫిలింనగర్‌లో జోరుగా వినిపిస్తోంది. 'కౌన్‌బనేగా కరోడ్‌పతి' సబ్జెక్ట్‌తో నిర్మాణమైన ఈ సినిమాని తెలుగులో తీయడమంటే బానే వుంటుంది కదా!



చింది. కళ్లు బల్బుల్లా మారాయి.

★★★

మూడోవారానికి కావ్య లేడిలా గెంతడం మొదలుపెట్టింది. దుర్గారావు, సుభద్ర కావ్యని ఇలా మార్చిన డాక్టర్ నౌరసమ్‌ని చూడడానికి అతనికి క్లినిక్‌కి వచ్చారు.

"డాక్టర్! మీ రుణం ఎలా తీర్చుకోవాలో తెలియడంలేదు. కావ్య పెళ్లిఇక దగ్గర పడింది. మీరు తప్పక రావాలి" అంటూ ఒక వెండి పళ్లెంలో జరీ పంచలచాపు, శుభలేఖతో కలిపి ఇచ్చారు.

డాక్టర్ నౌరసమ్ ఆనందంతో బుజాలు కదిలిపోతూ నవ్వాడు.


"ఈ సక్సెస్ కేవలం నాదేకాదు. కావ్య అంత పట్టుదలగా నేను చెప్పినవి ఫాలో అవడం ఆషామాషీ కాదు" అన్నాడు వెండిపళ్లెం అందుకుంటూ.

★★★



## సాధ్యం కాలేదు!

శిల్పాశెట్టి ఓ సినిమా కోసం గుండు చేయించుకుంటున్నానని శిల్పాచెప్పింది. 'నేను గుండు చేయించుకుని నటించడానికి ఎంతగానో రెడీ అయ్యాను. అయితే నాకున్న ఇతర కమిట్‌మెంట్స్ వల్ల అది సాధ్యంకాదని తేలడంతో గుండుని మేకప్‌తోనే చేసుకోవాల్సి వచ్చింది. నాకు గుండు గెటప్ కోసం విద్యాధర్ అనే ఆయన దాదాపు మూడు గంటలు శ్రమపడి సహజమైన గుండులా కనిపించేలా చేసాడు. ఆ గుండు గెటప్‌తో వున్న సీన్లని ఒక్కరోజులోనే పూర్తి చేసేశాం' అని చెబుతోంది శిల్ప.




ఫోర్ వీక్స్ అయిపోయాయి.

కావ్య ట్రీట్‌మెంట్ పూర్తయింది. ఇప్పుడు ఇల్లంతా తూనీగలా పరుగెడుతోంది.

'నేను నీలేష్‌కు సరైన జోడి. ఇక మేం ఇద్దరం మేడ్ ఫర్ ఈచ్ అదర్‌లా ఫ్రెండ్స్ అంతా జెలస్ అయ్యేలా ఉంటాం' అనుకుంటూ అద్దంలో తనను తాను చూసుకుంటూ కూనిరాగాలు తీసుకుంటోంది. ఒళ్లు తగ్గడమే కాకుండా జ్యూసెస్ ప్రభావంతో జుట్టు పట్టుకుచ్చులా టీవీ యాడ్స్‌లో చూపించే సుందరీమణుల హెయిర్‌తో పోటీపడేలా తయారయింది. కావ్యకు తన రూపం చూసుకుంటూ వున్నకొద్దీ డాక్టర్ నౌరసమ్‌మీద అభిమానం పెరిగిపోసాగింది. తన అందం మీద తనకే ఈర్ష్య కలుగుతుందేమో అన్న అనుమానం వచ్చింది కావ్యకు.

★★★

పెళ్లిరోజు రానే వచ్చింది.

పెళ్లికూతురి అలంకరణతో కావ్య మెరిసిపోతోంది.

కావ్య కేస్ టేకప్ చేసిన డాక్టర్ నౌరసమ్ పేరు వూళ్లో మారుమ్రోగిపోతోంది. అతి కష్టంమీద ఆ రోజు పేషెంట్స్‌ని పంపించి కావ్య పెళ్లికి హాజరయ్యాడు.

డాక్టర్ నౌరసమ్ వచ్చేసరికి పెళ్లితంతు ముగిసింది. పెళ్లిలో కట్టిన ధోవతి మార్చి సూట్ వేసుకోవడానికి నీలేష్‌ని లోపలకు తీసుకువెళ్లారు. అప్పటికి వచ్చాడు డాక్టర్ నౌరసమ్.

దుర్గారావు, సుభద్ర చాటంత ముఖాలతో నవ్వుకుంటూ డాక్టర్ నౌరసమ్‌ని గ్రీట్ చేసి అతనికి మళ్లీ ఓ వెండిపళ్లెంలో పట్టుపంచెల చాపు, థౌజండ్ రుపీస్ పెట్టి ఇచ్చారు.

కావ్య ఆయన కాళ్లకు నమస్కారం చేయబోయింది.

"ఇదేంటమ్మా... నువ్వొక్కత్తివే కాదు, మీ ఆయనతో కలసి నమస్కారం చేయాలి" వారించాడు.

"ఈయనేనండీ మా ఆయన. ఇద్దరం చేస్తున్నాం ఆశీర్వదించండి" ఈ మాటలంటున్నప్పుడు కావ్య గొంతు కొంచెం బొంగురుపోవడం గమనించాడు డాక్టర్ నౌరసమ్.

"ఇదేమిటి పెళ్లికొడుకు మారేడేమిటి?" అని ఆశ్చర్యంగా చూసాడు నౌరసమ్.

"పెళ్లికొడుకు ఆయనేనండీ. ఈ పక్కన మేం మా అమ్మాయి నీలేష్‌కి తగ్గట్టుగా ఉండాలని తాపత్రయపడితే పెళ్లివారు అట్నుంచి పెళ్లికొడుకుని మా అమ్మాయికి తగ్గట్టు తయారుచేసారు" అన్నారు దుర్గారావు, సుభద్ర పూడిపోయిన గొంతుకలతో.

"అలాగా... అయితే మళ్లీ... కావ్యా యూ డోంట్ వర్రీ. నా నైన్ జ్యూస్ థెరపీతో నీలేష్‌ని నీకు తగ్గ జంటగా చేసే పూచీ నాది. ఎలాగూ జ్యూస్‌కేర్, డయట్ షెడ్యూల్ చూసుకోవడానికి నువ్వింట్లో ఉంటావు కాబట్టి నో వర్రీ ఎటాల్. అయితే ఒక మాట. ఈమధ్యన ఇన్‌ఫ్లేషన్ పెరిగి రోజులు గడ్డురోజులైపోయాయి కాబట్టి నా ఫీజులో కొంత ఛేంజ్ ఉంది. డెయిలీ నైన్ హండ్రెడ్‌కి బదులు ఎయిటీన్ హండ్రెడ్ పే చేయాలి. అది మీకు కష్టం కాదు సో...కావ్యా, నీలేష్ బీ హేపీ. రేపే నా క్లినిక్‌కి రావడం మర్చిపోవద్దు. ఆ...అదీ ఫీజు తీసుకుని...ఏదమ్మా అక్షతలు" అంటూ కొత్త పేషెంట్ అదీ సాలిడ్‌గా ఉన్న పేషెంట్ దొరికిన ఆనందంలో ముఖమంతా సంతోషం చేసుకుని మురిసిపోయాడు డాక్టర్ నౌరసమ్.

☆